# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

50 ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXX   YEAR OF OUR LORD JESUS CHRIST, 2025 MARCH   NO. 04


## THE HOLY BIBLE

**Please memorize this portion**

కీర్తనలు 19:1-9

1. ఆకాశములు దేవుని మహిమను వివరించు-చున్నవి అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది.
2. పగటికి పగలు బోధచేయుచున్నది. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది.
3. వాటికి భాషలేదు మాటలులేవు వాటి స్వరము వినబడదు.
4. వాటి కొలనూలు భూమియందంతట వ్యాపించి-యున్నది లోకదిగంతములవరకు వాటి ప్రకట-నలు బయలువెళ్లుచున్నవి వాటిలో ఆయన సూర్యునికి గుడారము వేసెను.
5. అతడు తన అంత:పురములోనుండి బయలు-దేరు పెండ్లికుమారునివలె ఉన్నాడు శూరుడు పరుగెత్తనుల్లసించునట్లుతన పథమునందు పరుగెత్త నుల్లసించుచున్నాడు.
6. అతడు ఆకాశమున ఈ దిక్కునుండి బయలుదేరి ఆ దిక్కువరకు దానిచుట్టు తిరిగి వచ్చుచున్నాడు అతని వేడిమికి మరుగైనది ఏదియు లేదు.
7. యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది అది ప్రాణమును తెప్పరిల్లజేయును యెహోవా శాసనము నమ్మదగినది అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును.
8. యెహోవా ఉపదేశములు నిర్దోషమైనవి, అవి హృదయమును సంతోషపరచును యెహోవా ఏర్పరచిన ధర్మము నిర్మలమైనది, అది కన్నులకు వెలుగిచ్చును.
9. యెహోవాయందైన భయము పవిత్రమైనది, అది నిత్యము నిలుచును యెహోవా న్యాయవిధులు సత్యమైనవి, అవి కేవలము న్యాయమైనవి.

# యెష్షయి మొద్దు !

## STUMP OF JESSE!




గౌరవనీయురాలైన ముఖ్య సంపాదకురాలు, రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి




మన ప్రభువు రక్షకుడైన యేసుక్రీస్తు సాటిలేని నామమున విస్తరించబడిన నా ప్రతిధ్వనించు పిలుపు కుటుంబమునకు శుభములు!

నేను యెషయా 11వ అధ్యాయమును చదువుచుంటిని, ఈ అధ్యాయము యేసుక్రీస్తుయొక్క పరిచర్య గురించి ప్రవచించబడినదిగా చక్కగా ఎరుగబడినది. ఏదిఏమైనా, నేను ప్రత్యేకముగా నాకుగా నేను మొదటి వచనమునకు ఆకర్షించ-బడ్డాను.

యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును వాని వేరులనుండి అంకురము ఎదిగి ఫలించును. యెషయా 11 : 1 (హెచ్ సి యస్ బి)

### మొద్దు!

మొద్దు అనే పదము నా అకర్షణకు గురియైనది. మొద్దు అనగా సరియైన అర్థము ఏమిటి? మొద్దు సూచించునదేమనగా జీవితం ముందుగానే ముగిసిపోవడము, వృద్ధి చెందిన జీవితము అకస్మాత్తుగా ముగింపునకు రావడము. ఇది క్షీణదశను, ఒకసారి అభివృద్ధి చెంది ప్రస్తుతము శేషముగా మిగిలిన దానిని సూచిస్తుంది.


తరువాయి భాగము 3వ పేజిలో





## ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

* Please Subscribe and Share *

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

REACHING NATIONS

## *from your dearly beloved brother...*





### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

**HON. EDITOR-IN-CHIEF**
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
**HON. MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
**GENERAL MANAGER**
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
**ADMINISTRATION**
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
**EDITORIAL BOARD**
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.
**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858
95661 31858
**E.MAIL**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
**YOUTUBE CHANNEL**
Echo of His Call

**మన దేవుడైన యెహోవాను ఘనపరచుడి ఆయన పాదపీఠము ఎదుట సాగిలపడుడి ఆయన పరిశుద్ధుడు. - కీర్తనలు 99 : 5**

క్రీస్తునందు ప్రియులారా,

ప్రభువు ఈ సంవత్సరములోని మొదటి రెండు నెలలు కృపతో మమ్ములను నడిపించాడు. మేము ఆయనకు మహిమ, ఘనత మరియు మెప్పును ఇచ్చుచున్నాము. మా ప్రధాన సంఘము మరియు కార్యాలయములోని మా పరిచర్యలలోని ప్రతిదానియందు ఆయన సమృద్ధియైన ఆశీర్వాదములను బట్టి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. సంతోషపురము, చేపాక్ మరియు వేలచేరిలయందు మా తమిళ్ నెహెమ్యా బైబిల్ కళాశాలలకొరకు, అదే విధముగా రెసిడెన్షియల్ హింది నెహెమ్యా బైబిల్ కళాశాలల కొరకు మీరు ప్రార్థించాలని మేము మిమ్ములను దీనమనస్సుతో వేడుకొనుచున్నాము. నేటి ప్రపంచములో, పరిచర్యలో సమర్పణ కలిగిన వ్యక్తులను కనుగొనుట అనునది సవాలుగా మారుట అనునది ఎక్కువగుచున్నది. కాబట్టి, సమర్పణ కలిగిన విద్యార్థుల కొరకు మీ ప్రార్థనలు ఎంతో అవసరము.

మా మాసపత్రికలు 16 వేరు వేరు భాషలలో ముద్రించబడుచున్నవి మరియు వాటిని మేము ఉచితముగా పంచుతున్నాము. ఏది ఏమైనా, ముద్రించబడిన సాహిత్యమును చదువు ఆసక్తి యౌవన తరము మధ్య అతివేగముగా తగ్గిపోవుచున్నది. ప్రతిధ్వనించు పిలుపు పత్రికను మీ స్నేహితులు మరియు బంధువులకు పరిచయము చేసి, అనేకమందిని మేము చేరుటకు మాకు సహాయము చేయవలసినదిగా మిమ్ములను ప్రోత్సహించుచున్నాము.

దేవుని కృపచేత, మేము ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్‌నందు భక్తికి సంబంధించిన వర్తమానములను అనుదినము ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు భాషలలో ప్రసారము చేయుచున్నాము. అదనముగా, మా ఆదివారపు ఆరాధన కార్యక్రమములు మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ నందు ప్రసారము చేయబడుచున్నాయి. మీరు చూచి ఆశీర్వదించబడాలని మేము మిమ్ములను ఆహ్వానించుచున్నాము.

యౌవనుల కొరకు మా గ్లోబల్ విజన్ మరియు కిడ్ కేర్ పరిచర్యను (జివివైకెసి) మీ ప్రార్థనలలో దయచేసి జ్ఞాపకము చేసుకొనుము. మీరు కూడ ఉచితముగా ఈ పరిచర్యలో ఉచితముగా ప్రవేశించవచ్చును. ప్రపంచమంతట ఉన్న యౌవన మరియు పిల్లలకొరకు మీరు ఉన్న స్థలములోనే ప్రతి రోజు రాత్రి 10 గంటలకు ప్రార్థించుటకు మిమ్ములను మీరు సమర్పించుకొనుడి. మీ మొబైల్ ఫోన్‌నందు మీకు జ్ఞాపకము చేయు విధముగా మీరు ఏర్పాటు చేసికొని ప్రార్థించుము:

ప్రభువా, ప్రపంచమంతట ఉన్న యౌవన పురుషులు మరియు యౌవన స్త్రీలు మరియు పిల్లలందరిని జ్ఞాపకము చేసుకొనుము.

ఈ పరిచర్య రెండు సంవత్సరాల నుండి ప్రారంభమైన కారణమున, అనేకులు ఇందులో ప్రవేశించారు మరియు దేవుడు వారిని సమృద్ధిగా ఆశీర్వదించాడు. మీరు ఇందులో పాలుపంపులు పంచుకోవాలని ఆశిస్తే, దయచేసి మాకు తెలియజేయండి.

క్రింద ఉన్న పరిచర్యలకొరకు మీరు ప్రార్థన చేయాలని మేము మిమ్ములను వేడుకొనుచున్నాము, ఇవి దేవుని కృపచేత ఎంతో చక్కగా జరుగుచున్నాయి.

సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, బైబిల్‌కోర్ (బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు) తమిళ్, ఇంగ్లీషు మరియు హిందీ భాషలలో.

మీ ఆసక్తితో కూడిన ప్రార్థనలు మరియు ఆర్థిక సహకారము కొరకు మేము ఎంతగానో కృతజ్ఞులమైయున్నాము. తన కనికరముతో దేవుడు మిమ్ములను సమృద్ధిగా ఆశీర్వదించునుగాక!

My son, Pastor Alex Samson Sam, entered the Kingdom of the Lord on February 13th, 2025.

క్రీస్తుయేసునందు మీ సేవకులు

*Pr. Alex Samson Sam*
*Pr. S. Sam Selva Raj*

(+91) 98410 71858 / (+91) 98412 71858 E.mail : sam@echoofhiscall.org

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) YouTube Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

## దయచేసి గమనించండి: ప్రతిధ్వనించుపిలుపు చదువరులు

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్స్‌ను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

1వ పేజి తరువాయి భాగము...

అభివృద్ధి నిలిచివేయబడినప్పుడు మిగిలినది. ఇది అంతిమము యొక్క చిత్రమైయున్నది. జీవములేనిది, మిగిలినది, మరియు భవిష్యత్తులేనిదిగా కనిపించేది. గతములో ఉండినదానికి ముగింపుగా మొద్దు సూచిస్తుంది, కుళ్లిపోవడానికి ఉద్దేశించబడినది మరియు తుదకు అదృశ్యమవుతుంది.

ఈ వచనము దావీదు యొక్క రాజ వంశమును సూచిస్తుంది, శేషమునకు తగ్గిపోయి-నది-మొద్దు. శేషముగా ఉన్నవారు బ్రతికియున్నవారు, శ్రమలను సహించినవారు, వ్యతిరేకతను ఎదుర్కొన్న-వారు, మరియు స్థిరముగా నిలిచినవారు. యెషయా 11:1 తనయొక్క నమ్మదగిన శేషమై ప్రజలకు చేయుటకు దేవుడు ఏమైతే ఉద్దేశించాడో ఆ వాగ్దానమై యున్నది. ప్రతి తుపాను ద్వారా ఆయనను ఎవరైతే హత్తుకొని యుంటారో, యేసుక్రీస్తు పునాదిమీద స్థిరముగా ఉంటారో వారే శేషముగా ఉన్నవారు.

దావీదు మరియు అతని సంతతిపట్ల దేవుని యొక్క అసలైన ఉద్దేశము ఏమనగా సింహాసనమును నిరంతరము ఏలుట. అయినప్పటికి, చరిత్ర ఇతర కథను తెలియజేస్తుంది. 2వ రాజులు 24 మరియు 25వ అధ్యాయములలో, యూదా రాజైన సిద్కియా, చివరి రాజు (ఇతని పేరునకు అర్థము దేవుని బహుమానము), నెబుకద్నెజరుచేత పట్టబడుట, ఈ విధముగా దావీదు వంశము యొక్క రాజ అధికారమును స్పష్టమైన ముగింపునకు తీసుకొనివచ్చుట అను విషయములను చూస్తాము. దాదాపు 600 సంవత్సరాలు, ఇశ్రాయేలులో రాజులేడు.

ఈ నిశ్శబ్ధ కాలమున, దేవుడు తన వాగ్దానమును మరచిపోయినట్లుగా కనిపిస్తుంది. అయితే దేవుడు అపనమ్మకస్థుడు కాడు, ఆయన తాను నిర్ణయించిన కాలము కొరకు ఎదురుచూచుచుండెను. ఇశ్రాయేలు ప్రజలు యూదుల రాజు కొరకు గొప్ప నిరీక్షణతో ఎదురుచూచుచుండిరి. తరువాత, కాలము పరిపూర్ణ-మైనప్పుడు, యెష్షయి మొద్దునుండి చిగురు రావాలని దేవుడు ప్రకటించాడు.

## చిగురు!

మృతమైన మొద్దునుండి ఏ విధముగా జీవము చిగురించును? అది అసాధ్యముగా కనిపిస్తుంది. అయితే అత్యంత నిరీక్షణలేని పరిస్థితులు కూడ ఉజ్జీవింపబడతాయి. ఇశ్రాయేలు ముగింపుగా ఉండుటకు ఏమి ప్రత్యక్షమైనదో- దానియొక్క బలమైన రాజ్యము జీవము లేని శేషముగా తగ్గించబడినది- యేసుక్రీస్తు పుట్టుక ద్వారా దేవుని వాగ్దానము నెరవేరుటకు ఒక స్టేజిగా మారిపోయినది.

ఇశ్రాయేలీయుల ఆశలకు వ్యతిరేకముగా, తమ శత్రువులను పడద్రోయుటకు బలమైన మరియు శక్తివంతమైన రాజుగా క్రీస్తు వస్తాడని వారు ఊహించారు, యేసు దీనుడిగా పశువుల శాలలో జన్మించాడు. కొన్నిసార్లు, దేవుని వాగ్దానములు మానవ ఆశలను నిరాకరించే మార్గ-ములలో బయలుపరచబడతాయి. అయినప్పటికి ఆయన ప్రణాళికలు ఎప్పటికిని సంపూర్ణమైనవి.

యెష్షయి మొద్దునుండి, చిగురు వచ్చును- నూతన జీవము, నిరీక్షణ మరియు పునరుద్ధరణకు గుర్తు.

## చిగురుమీద ప్రతిబింబము!

మనము మొద్దునుండి చిగురు యొక్క చిత్రాలను ధ్యానించడానికి చమత్కారమైన చిగురును ఉపయోగించవచ్చును.

### 1. వాగ్దానముల ఆధారము!

### 1. SOURCE OF PROMISES!

మన దేవుడు వాగ్దానముల దేవుడైయున్నాడు. ఆయన నిబంధనలు చేసిన తరువాత తన మాట విషయమై ఎప్పటికిని వెనుకకు వెళ్లడు. మన పునాది ఆయన వాగ్దానములమీద కట్టబడినప్పుడు, మనము జయించువారికంటే ప్రాముఖ్యమైనవారము ఏలయనగా ఆయన వాగ్దానములు యేసుక్రీస్తునందు అవునంటే అవును కాదంటే కాదు అన్నట్లుగా ఉన్నాయి. దేవుడు తన మాటను ఎప్పటికిని మరచిపోడు. ఆయన తన వాగ్దానములు ఊహించని కాలములలో కూడ నెరవేర్చును, ఆయన వాగ్దానములను నెరవేర్చుటములో నమ్మదగినవాడు.

ఆయన తన వాగ్దానమును దావీదు జీవితములో నెరవేర్చాడు. నీ మట్టుకు నీ సంతానమును నీ రాజ్యమును నిత్యము స్థిరమగును, నీ సింహాసనము నిత్యము స్థిరపరచబడును అనెను. 2 సమూయేలు 7:16.


**Statement about ownership and other particulars about the Newspaper Echo of His Call (Telugu) - Form IV (See Rule 8)**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | **New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai - 600 005.** |
| 2. Periodicity | : | **Monthly** |
| 3. Printer, Editor, Owner & Publisher | : | **S. Sam Selva Raj** (Same Address) |
| 4. Nationality | : | **Indian** |

I, **S. Sam Selva Raj** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**March 2025** **S. Sam Selva Raj.**

కొంతకాలము, దేవుడు తన వాగ్దానమును మరచిపోయినట్టుగా కనిపించినది, సింహాసనముమీద దావీదు వంశమునుండి రాజు లేనట్టుగా. ఏది ఏమైనా, మొద్దునుండి చిగురు పుట్టుకొని వచ్చెను, ఎదురుచూడని కాలమున దేవుని మాట నెరవేరినది.

...నేను నీతో చెప్పినది నెరవేర్చువరకు నిన్ను విడువను. ఆది... 28:15.



## God promised - Abraham descendants would be as numerous as the stars

ఆదికాండము 22వ అధ్యాయములో, దేవుడు అబ్రాహామునకు ఈ విధముగా వాగ్దానము చేశాడు అదేమనగా అతని సంతానము ఆకాశపు నక్షత్రములవలె ఉందురు. ఏది ఏమైనా, వాగ్దాన పుత్రుడైన ఇస్సాకును బలి అర్పించమని అడిగినపడు అబ్రాహాము యొక్క విశ్వాసము పరీక్షింపబడినది. అబ్రాహాము తన చేతిలో ఉన్న కత్తిని ఎత్తినప్పుడు, దేవుడు ఇస్సాకుకు బదులుగా బలి కొరకై గొఱ్ఱెపిల్లను దయచేశాడు. పరిస్థితులు అసాధ్యముగా కనిపించినప్పటికిని దేవుడు తన వాగ్దానములను సజీవముగా ఉంచుటకు నమ్మదగినవాడని ఈ కథ తెలియజేస్తుంది.

నేడు ఆయన వాగ్దానములను జ్ఞాపకము చేసికొని ఆయనను అడుగుము!

## 2. నిరీక్షణ పునరుద్ధరించబడినది!

## 2. HOPE RESTORED!

యేసుక్రీస్తు యొక్క వర్తమానము నిరీక్షణతో కూడినది- నిరీక్షణలేని పరిస్థితులలో కూడ ప్రతి ఒక్కరికి నిరీక్షణను ఇచ్చునది. ప్రపంచమంతట, అనేకులు ఇబ్బందికి గురవుచున్నారు ఏలయనగా వారి సంబంధములలో, ఆర్థిక పరిస్థితులలో, భవిష్యత్తు, ఉద్యోగములు మరియు అత్యంత ప్రాముఖ్యముగా వారియందు వారు నిరీక్షణను కోల్పోవుచున్నారు. నిర్జీవ పరిస్థితులకు నిరీక్షణను తిరిగి యేసుక్రీస్తు అనుగ్రహిస్తాడు అనునది శుభవార్త.

మృత మొద్దునుండి చిగురు వచ్చినట్లుగా, యేసుక్రీస్తు నిర్జీవ పరిస్థితులను నూతన జీవముగా మార్చగలడు. యేసు పుట్టుక యొక్క ప్రాముఖ్య వర్తమానములలో ఇది ఒకటి, నిరీక్షణ. మొద్దు, ఒకప్పుడు నిర్జీవమైనది మరియు నిరీక్షణకు ఆవలనున్నది, చిగురును తీసుకొని రాగలదు- ఒక నూతన జీవము!

ఈ మొద్దు, ఒకప్పుడు పుష్పములు, ఆకులతో పచ్చని చెట్టుగా అభివృద్ధి చెందినది, ఆకాశపక్షులు దాని కొమ్మలమీద నివాసము చేసుకొన్నాయి మరియు నీడను మరియు కాపుదలను అనుగ్రహించాయి, అయితే ప్రస్తుతము విరిగిపోయినదిగా, శూన్యమైనదిగా, మరియు జీవములేనిదిగా నిలిచినది. ఇది ప్రస్తుతము ఉపయోగములేనిదిగా, ఉద్దేశము లేనిదిగా కనిపిస్తుంది మరియు కృశించిపోవుటకు మిగిలిపోయినది. అయినప్పటికి, ఈ నిర్జీవ స్థితినుండి, చిగురు పుట్టుకొని వచ్చినది- సమృద్ధి జీవము కలిగిన నూతన శాఖ పుట్టుకొని వచ్చినది.



## Zarephath was gathering sticks!

తీవ్రమైన కరువు ఉన్న కాలమున, సారెపతు విధవరాలు తాను మరియు తన కుమారుడు చనిపోకమునుపు చివరి భోజనము సిద్ధపరచుటకు కట్టెలను సమకూర్చుచుండెను. ఏలీయా కోరికమేరకు, అతనికి రొట్టెను సిద్ధము చేయుటకు తన దగ్గర ఉన్న కొంచెము పిండి మరియు కొంచెము నూనెను ఉపయోగించినది. ఆశ్చర్యముగా, దేవుడు తొట్టిలోని పిండి మరియు బుడ్డిలోని నూనె అయిపోదని ఆ కుటుంబమునకు నిశ్చయముగా తెలియజేసి ఆ విధముగా చేశాడు.

ఈ కథ (1 రాజులు 17:7-16) నిర్జీవమైన మొద్దునుండి చిగురు పుట్టుకొచ్చిన విధముగా, దేవుడు అత్యంత నిరాశ పరిస్థితులను పునరుద్ధరించి నిరీక్షణను కలిగించి మరియు బ్రతికిస్తాడని తెలియజేస్తుంది.

మీ పరిస్థితి ఎంతటి నిరీక్షణ లేనిదిగా కనిపించినప్పటికి, యేసునందు విశ్వాసముంచుము. ఆయన వాగ్దానములకు ఆధారభూతుడై మరియు నిరీక్షణను పునరుద్ధరించువాడైయున్నాడు.

### దేవుని యొక్క పునరుద్ధరణ మరియు నూతన ప్రారంభములు!

**దేవుడు నిరీక్షణను పునరుద్ధరించును:**

దేవుడు ఇతరులకు చేసినట్టుగా మన జీవితములలో కూడ దానినే చేయగలడు-నిరీక్షణ లేని పరిస్థితులను సంతోషము మరియు పునరుద్ధరణకు ఆధారములుగా మార్చును. తన సమస్యలను దేవుని పాదముల యొద్దకు తీసుకొని వచ్చిన విధవరాలివలె, మనము కూడ మన భారములను యేసుక్రీస్తుకు అప్పగించాలి. మనము సమస్తము ఆయనకు అప్పగించినప్పుడు, ఆయన మన బాధను సంతోషముగా మార్చును మరియు మన నిరీక్షణను పునరుద్ధరించును. నిరీక్షణ కోల్పోయామని మనము ఆలోచించినప్పటికి యేసుక్రీస్తు నామములో ఆ ఆలోచన మారి పునరుద్ధరించబడుతుంది.

## 3. పోగొట్టుకొన్న దానిని అధిగమించువాడు!

## 3. OVERCOMER OF LOSS!

మన పరిస్థితులలో మనము బలికి గురియైనవారముగా నిలిచియుండకుండ అధిగమించువారుగా ఉండుటకు లేవాలని దేవుడు మనలను పిలుచుచున్నాడు. ఈ సంవత్సరము నీకు ఏ విధముగా ఉన్నప్పటికి లేక గతమునుండి నీవు మోయు చున్న భారము ఏ విధముగా ఉన్నప్పటికి, దీనిని జ్ఞాపకము చేసుకొనుము. విరిగిదానిని లేక పోగొట్టుకొన్నదానిని యేసుక్రీస్తు పునరుద్ధరిస్తాడు. ఆయన మనలను తండ్రితో సమాధానపరుస్తాడు ఏలయనగా ఆయన పునరుద్ధరణ మరియు సమాధానమునకు దేవుడై యున్నాడు.

మీరు దేనిని పోగొట్టుకొన్నప్పటికి-అవిధేయత ద్వార, పాపము లేక దేవునికి దూరముగా పోవడము ద్వార- ఆయన దానిని పునరుద్ధరించగలడు. తన మరణము ద్వారా తండ్రితో మన సంబంధమును పునరుద్ధరించగలిగినప్పుడు, ఎంతగా మన జీవితములోని ఇతర విషయములను పునరుద్ధరించగలడు? యేసు చనిపోవడానికి వచ్చాడు కాబట్టి మనము దేవునితో సమాధానపడగలము. మీరు దేనిని పోగొట్టుకొన్నప్పటికి, ఆయన వాగ్దానమును జ్ఞాపకము చేసుకొనుము మరియు పునరుద్ధరణ మీ జీవితములో ఆయన తీసుకొనివచ్చుటకు ఆయన యందు విశ్వాసముంచుము.

జీవములేని, మృతమైన మొద్దునుండి దేవుడు జీవమును తీసుకొనిరాగలిగినట్లయితే, మీ కొరకు మరియు నా కొరకు ఆయన ఎంతగా చేయగలడు?

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## మార్చి 19 2025 నుండి 2025 ఏప్రిల్ 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✞ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

మార్చి 19. మా ప్రార్థన భాగస్వాములు, విశ్వాసభాగస్వాములు, జీవిత భాగస్వాములు, సబ్స్క్రైబింగ్ భాగస్వాములు, గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించినందుకు.

మార్చి 20. మారుమూల ప్రాంతములలో దేవుని యొక్క పనిలో పాలుపంపులు పంచుకొనుచున్న మిషనరీలు మరియు వారి కుటుంబములను బట్టి

మార్చి 21. బైబిల్సను మరియు క్రైస్తవ సాహిత్యమును ప్రపంచవ్యాప్తముగా ముద్రించడములో పాలుపంపులు పంచుకొనుచున్న వారి అక్కఱలను తీర్చుచున్నందుకు

మార్చి 22. వారి వ్యక్తిగత అక్కఱలు ఉన్నప్పటికి మా పరిచర్యలకు ఆర్థికముగా సహాకారము అందించుటకు భాగస్వాములను అందించుచున్నందుకు.

మార్చి 23. మా ప్రతిధ్వనించు పిలుపు ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను బట్టి

మార్చి 24. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును కాపాడుచు మరియు మంచి ఆరోగ్యమును ఇచ్చుచున్నందుకు.

మార్చి 25. మిషనరీలకు ప్రార్థన మరియు ఆర్థిక సహాయమును అందించుటకు మమ్ములను బలపరచుచున్నందుకు

మార్చి 26. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాలలు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సుల యొక్క కార్యక్రమములన్నిటిని బట్టి

మార్చి 27. క్రైస్తవ హిత బోధలమీద ఆధారపడి మిషనరీలచేత స్థాపించబడిన పాఠశాలలతో ప్రపంచమును ఆశీర్వదించుచున్నందుకు

మార్చి 28. 1969 నుండి మాసపత్రిక పరిచర్యపట్ల మా సమర్పణను అత్యధికమైన ఆశీర్వాదములతో ఆశీర్వదించినందుకు.

మార్చి 29. ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ కొరకు నూతన సబ్స్క్రైబర్లతో మమ్ములను ఆశీర్వదించినందుకు.

మార్చి 30. యౌవనుల మరియు కిడ్కేర్ పరిచర్య కొరకు మా గ్లోబల్ విజన్ను ఆశీర్వదించినందుకు.

మార్చి 31. మా రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములను బట్టి

ఏప్రిల్ 01. యుద్ధము వలన భయము మరియు గందరగోళ పరిస్థితుల మధ్య ప్రత్యేకముగా అన్ని దేశాలమీద దైవిక కాపుదలను బట్టి, సమాధానము మరియు స్థిరత్వము కొరకు ప్రయాసపడుచున్నందుకు.

ఏప్రిల్ 02. రాజకీయ మరియు మత వ్యతిరేకతల మధ్య మన క్రైస్తవ పరచర్యలు అభివృద్ధి చెందుచున్నందును బట్టి

ఏప్రిల్ 03. పలురకములైన పరిచర్యలద్వారా సువార్తను వ్యాప్తిచేయుటలో మా సీనియర్ పాస్టర్ యొక్క సమర్పణను బట్టి

## ✞ వీటి కొరకు ప్రార్థించుము.....

ఏప్రిల్ 04. ప్రభుత్వ పరీక్షలు వ్రాయబోవుచున్న మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల 10 తరగతి విద్యార్థుల కొరకు

ఏప్రిల్ 05. 2025-2026వ అకాడమిక్ సంవత్సరమునకుగాను మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలకు తగిన విద్యార్థులు ప్రవేశించునట్లు

ఏప్రిల్ 06. మా సీనియర్ పాస్టర్, యస్. శ్యామ్ సెల్వ రాజ్, పలురకములైన పరిచర్యలకొరకు నూతన దర్శనములతో ఆశీర్వదించబడునట్లు

ఏప్రిల్ 07. మత్తుమందులకు దాసులైన యౌవన మరియు పిల్లల కాపుదల కొరకు

ఏప్రిల్ 08. ప్రపంచమంతట అన్న పిల్లలు మరియు యౌవనులు చెడు అలవాట్లనుండి విడుదల పొందుటకొరకు

ఏప్రిల్ 09. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలకు 2025-2026వ అకాడమిక్ సంవత్సరమునకుగాను నూతన విధ్యార్థుల ప్రవేశము కొరకు

ఏప్రిల్ 10. ప్రపంచమంతట పిల్లల అక్రమ రవాణా నిర్మూలించబడునట్లు

ఏప్రిల్ 11. ప్రపంచమంతట ఉన్న సంఘముల మధ్య ఉజ్జీవము కొరకు

ఏప్రిల్ 12. ప్రసిడెంట్లు, ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు మరియు అన్ని దేశాల పార్లమెంటు సభ్యులను బట్టి

ఏప్రిల్ 13. ప్రపంచములోని యౌవనులు మరియు పిల్లలు యేసుక్రీస్తును వారి స్వంత రక్షకునిగా అంగీకరించునట్లు

ఏప్రిల్ 14. ప్రపంచమంతట ఉన్న ప్రజలందరి అక్కఱలకొరకు

ఏప్రిల్ 15. అన్ని దేశాలు ఐక్యత, అభివృద్ధి మరియు సమాధానమును అన్ని విషయములలో మరియు ప్రణాళికలలో కలిగియుండునట్లు

ఏప్రిల్ 16. మా సహకారులు, క్షేమము కోరుకొనువారు మరియు ప్రార్థన మరియు ఆర్థిక సహకారము ద్వార మా పరిచర్యలను ఎత్తిపట్టుకొను స్నేహితులు ఆశీర్వదించబడునట్లు మరియు బలపరచుడునట్లు

ఏప్రిల్ 17. మా ప్రధాన మరియు శాఖ సంఘములలో గుడ్ఫ్రైడే మరియు ఈస్టర్ కార్యక్రమములను ఆశీర్వదించునట్లు

ఏప్రిల్ 18. ప్రపంచములో ఆర్థిక మాంద్యము ముగింపునకు వచ్చునట్లు, దానికి గురియైన వారికి ఉపశమనము కలుగునట్లు

4వ పేజి తరువాయి భాగము...



## God restored everything to Job!

యోబు 42వ అధ్యాయమునందు యోబు యొక్క కథను గురించి ఆలోచించుము. అతడు సమస్తమును పోగొట్టుకున్నాడు-తన పిల్లలు, సంపద మరియు ఆరోగ్యము. అతడు తన యొక్క తీవ్రమైన బాధలో ఉన్నప్పటికి, యోబు నమ్మకముగా నిలిచి-యుండెను. ముగింపులో, దేవుడు అతనికి సమస్తమును తిరిగి ఇచ్చాడు, తాను కలిగియున్న దానికంటె రెండంతలు ఆయన అతనికి అనుగ్రహించాడు. దేవుడు తిరిగి బాగుచేయువాడు అని ఇది తెలియజేస్తుంది, ఊహించని నష్టము తరువాత ఆయన సమృద్ధిగా ఆశీర్వ-దించాడు.



## David recovered everything

అదే విధముగా, దావీదు అమాలేకీయుల విషయములో సమస్తమును పోగొట్టుకున్నాడు దీనిని మనము 1 సమూయేలు 30వ అధ్యాయములో చూస్తాము. నిరాశ చెందుటకు బదులుగా, ప్రభువునుండి బలమును అతడు వెదకాడు మరియు సమస్తమును తిరిగి పొందుకున్నాడు. మీరు పోగొట్టుకొనిన సమస్తమును ప్రభువు మీకు తిరిగి సమకూర్చును గాక.

## 4. నూతన ప్రారంభములను తెరచువాడు!

## 4. OPENER OF NEW BEGINNINGS!



మనలో ప్రతి ఒక్కరి పట్ల దేవుడు ఒక ప్రణా-ళికను కలిగియున్నాడని బైబిల్ మనకు నిశ్చయముగా తెలియజేయును-మనకు నిరీక్షణ మరియు భవిష్యత్తును అనుగ్రహించు ఒక ప్రణాళిక. మనము ఆయన చేతులలో చెక్కబడియున్నాము. ఏదిఏమైనా, జీవితము కొన్నిసార్లు ఊహించని మలుపులు తీసుకుంటుంది, మరియు మనము దారిలో కోల్పోయినట్లు అనిపించవచ్చు.

యేసుక్రీస్తు యొక్క శ్రేష్టమైన లక్షణము ఏమనగా రెండవ అవకాశమును ఇచ్చు దేవుడై యున్నాడు. మనము పొరపాట్లు చేసినప్పటికిని, మన గందరగోళమునుండే ఆయన ఏదో ఒక శ్రేష్ఠమైనదానిని సృజించగలడు. రోమా 8:28 ఈవిధముగా సెలవిచ్చు-చున్నది.... దేవుని ప్రేమించువారికి మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవి...

ఆయన నూతన ద్వారములను మరియు నూతన ప్రారంభములను తెరచువాడు. మీరు దీనిని చదువుచుండగా, నూతన అవకాశములు మీకు రావాలని మరియు నూతన ప్రారంభములు మీ జీవితములోనికి రావాలని నేను ప్రార్థిస్తున్నాను. యేసుక్రీస్తు మనకు సమృద్ధిగా జీవమును మరియు ఉద్దేశమును ఇచ్చుటకు వచ్చాడు. ప్రార్థన ద్వారా మీ జీవితమును ఆయనకు సమర్పించుకొనుము, ఆయన సమస్తమును నూతన పరచును.

ఏమిలేనిచోట దేవుడు జీవమును సృజించ-గలడు. నిరీక్షణలేని జీవితమును నూతన ప్రారంభముగా రూపాంతరము చేయును. చిగురు-నూతన జీవము యొక్క గుర్తు-ఒకసారి మృతమైనదిగా కనిపించిన మొద్దునుండి అది చిగుర్చును. జీవములేని స్థలములకు జీవమును తీసుకొనివచ్చుటకు దేవుడు శక్తిగలవాడు. యెహెజ్కేలు 37వ అధ్యాయము ఎండిన ఎముకలతో మాట్లాడు సందర్భమును మనకు జ్ఞాపకము చేస్తుంది, అవి జీవమును మరల సంపాదించు-కుంటాయి. ప్రతి మృత పరిస్థితిలోనికి జీవమును మాట్లాడుము, ఇదే యేసుక్రీస్తు పుట్టుక యొక్క వాగ్దానము.

యెహెజ్కేలు ఎండిన ఎముకలతో నిండిన లోయయొక్క ఒక దర్శనమును చూశాడు. ప్రవచించమని దేవుడు అతనికి ఆజ్ఞాపించినప్పుడు, ఎముకలు కలసి వచ్చాయి, చర్మములతో కప్పబడ్డాయి మరియు జీవమును పొందుకున్నాయి మరియు విస్తారమైన సైన్యముగా మారిపోయాయి. ఈ శక్తివంతమైన పునరుత్థాన మరియు పునరుద్ధరణ చిత్రము మనకు తెలియజేయునదేమనగా దేవుడు అత్యంత ఫలములేని మరియు జీవములేని పరిస్థితులలో కూడ నూతన ప్రారంభములను సృష్టించ-గలడు.



Ezekiel saw a vision of a valley filled with dry bones

తరువాయి భాగము 9వ పేజిలో

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Qualification : 10th Standard & above
ECHO OF HIS CALL 1969-2019 REACHING NATIONS
Rush for admission! Medium :Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Diploma in Theology
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 55 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR -** Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Hindi Service : 4.00 p.m. Sunday**
19. **Telugu Service : 5.00 p.m. Sunday**
20. **English & Hindi Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.00 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకం సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ముల్ని ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

**(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)**

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## యెహోవాను ఆశ్రయించువాడు ధన్యుడు. సామెతలు 16 : 20.

నా పరిచర్య యొక్క ప్రారంభ సంవత్సరముల తరువాత, ఇతర దేశములలో ఏ విధముగా క్రైస్తవ సేవకులు నివసించారు అని తెలుసుకోవాలనే లోతైన ఆశను నేను వృద్ధి చేసుకున్నాను, వారు ఏ విధముగా వారి ఆత్మసంబంధమైన జీవితములను కట్టుకుంటారు, మరియు ఆ దేశాలలో ఏ విధముగా పరిచర్యలను నిర్వహిస్తారు అను మొదలగువాటిని తెలుసుకోవాలని ఆశకలిగియుంటిని. ఆ సమయములో, ఏది ఏమైనా, నేను ఆర్థిక వనరులను, ప్రజల సహాయము మరియు చాలినంత ఆత్మ సంబంధమైన వరములను చాలినంతగా లేకుండ ఉంటిని.

నేను ఆశ్చర్యపోయే విధముగా, 1989వ సంవత్సరములో నేను నా డైరీ-నందు ఈ విధముగా వ్రాయుటకు ధైర్యమును కలిగియున్నాను అదేమనగా ఈ సంవత్సరము నేను ఆగష్టు నెలలో మలేషియాను దర్శిస్తాను. నేను దానిని గురించి త్వరగా మరచిపోయాను మరియు దాదాపు మూడు నెలలు ఆ ఆలోచనను తిరిగి ఆలోచించలేదు. ఒకరోజు, నేను నా డైరీని చూస్తు ఉన్నప్పుడు నా ప్రణాళిక నాకు గుర్తుకు వచ్చినది. నేను మలేషియాను దర్శించవలసిన సమయము చాలా వేగముగా సమీపించుచున్నది, నేను ఈ విషయమును ప్రభువు సన్నిధిలో ఉంచాను, ఆయన మాటయందు విశ్వాసముంచాను. దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. ఫిలిప్పీ... 4:6.

దినములు వారములుగా మారిపోయాయి, అయినప్పటికి ఏమి సంభవించలేదు. నేను విదేశాలకు వెళ్లే అవకాశము లేదని నేను నా హృదయములో ఎరుగుదును, అయితే దేవునియందు నా విశ్వాసము స్థిరమైనదిగా ఉండెను. ఈ సమయమున, పరిచర్యకొరకు తరచుగా మలేషియాకు వెళ్లు ఒక సహోదరుడిని నేను కలుసుకొన్నాను. నా కోరికను అతనితో పంచుకొన్నాను, మరియు మరి కొన్ని విషయాలు మాట్లాడుకొనుటకు గాను చెన్నైలోని తన గృహమును దర్శించమని అతడు నన్ను ప్రోత్సహపరచాడు.

మరుసటి ఉదయము, నేను అతని ఇంటికి వెళ్లాను. దురదృష్టవశాత్తు, అతడు నిమగ్నమైయుండి మరుసటి దినము రమ్మని నన్ను అడిగాడు. ఈ విధముగా నెలరోజులు గడిచాయి. ప్రతిసారి నేను వెళ్లినప్పుడు నా సమయము మరియు డబ్బు ఖర్చు అవుతుంది, చివరికి నేను గ్రహించినదేమనగా అతడు నాకు సహాయము చేయుటకు అయిష్టముగా ఉన్నాడు. తుదకు, అతడు నాతో సూటిగా, నీవు మలేషియాకు వెళ్లలేవు అని చెప్పాడు. నాలాంటి వరము కలిగిన మరియు సామర్థ్యము కలిగిన వారే అక్కడికి వెళతారని చెప్పాడు. మలేషియాలో ఎవరు నిన్ను అంగీకరించరు. ఎంతమాత్రము నా దగ్గరకు రావద్దు అని చెప్పాడు.

అతని నన్ను నిరాశపరచినందుకు, నేను నిరీక్షణను కోల్పోలేదు. నేను నిరంతరము ప్రార్థించితిని, దేవునియొక్క చిత్తము నెరవేర్చబడుటకు ఓపికతో ఎదురుచూచుచుంటిని.

రెండు వారముల తరువాత, నేను నా కార్యాలయములో ఉత్తరములను చూస్తు ఉండగా, మలేషియానుండి ఒక ఉత్తరమును కనుగొన్నాను. అది పాస్టర్ దేవరాజులు నుండి వచ్చిన ఉత్తరము, అతడు అక్కడ సేవ చేయుచుండెను. అతని మాటలు క్రింది విధముగా ఉండెను:

క్రీస్తునందు ప్రియసహోదరుడైనశ్యామ్ సెల్వరాజ్,

నేను పుస్తక ప్రియుడను. నేను, పాత పుస్తకములను అమ్ము ఒక షాపును దర్శించాను. అక్కడ పాతది మరియు చినిగిపోయిన ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక యొక్క కాపీని చూశాను. నేను దానిని చదువుచుండగా, ప్రభువు నాతో మాట్లాడాడు. దయచేసి ముందటి కాపీలను కూడ నాకు పంపించుము, నేను తపాలా ఖర్చును భరించుదును. నేను వ్యక్తిగతముగా కూడ మిమ్ములను కలవాలని ఆశించుచున్నాను. నేను మీ రాకపోకలకు అయ్యే ఖర్చును, ఆహారపు ఖర్చును మరియు మీరు ఉండుటకు కావలసిన ప్రదేశము అను మొదలగువాటికి అయ్యే ఖర్చును నేనే భరిస్తాను. దయచేసి మలేషియాకు రమ్ము. అంతేకాకుండ, సింగపూర్ మరియు ఇండోనేషియాలో నీవు సేవచేయునట్లుగా నేను సిద్ధము చేస్తాను. మీవంటి దైవజనులు మాకు కావాలి. దయచేసి త్వరగా ఉత్తరమిమ్ము.

ప్రేమతో,<br>
పాస్టర్ దేవరాజులు.

దేవుని నమ్మకత్వమును నేను రుచిచూచి చాలా సంతోషించాను. నేను నా డైరీలో వ్రాసుకున్న విధముగా, నేను 1989వ సంవత్సరము ఆగష్టు నెలలో దర్శించు-టకు సామర్థ్యుడనైతిని, ఇది పాస్టర్ దేవరాజులు యొక్క ఆహ్వానము ద్వారా సంభవించినది. నేను సింగపూర్ మరియు ఇండోనేషియాలకు ప్రయాణము చేశాను, అక్కడ నేను వందలమంది ప్రజలకు వాక్యమును ప్రకటించాను, పాపము, శాపములు మరియు పేదరికము అను మొదలగువాటినుండి ప్రభువైన యేసుక్రీస్తుద్వారా విడుదల పొందుదురని సువార్తను ప్రకటించాను. అక్కడ సేవ చేయుటకు దేవుడు నన్ను ఆశీర్వదించడము మాత్రమే కాదు ఆ దేశాలలో ఉన్న దేవుని సేవకులతో శాశ్వత స్నేహమును ఏర్పరచుకొనుటకు ఆయన అనుమతించాడు - ఆ స్నేహము ఈ రోజునకు కూడ కొనసాగుచున్నది.

అప్పటినుండి, ప్రభువు నా పరిచర్యను విస్తరింపజేశాడు, దక్షిణాఫ్రికా, అమెరికా, ఇంగ్లాండ్, స్కాట్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా మరియు శ్రీలంక అను దేశములకు వెళ్లి ఆయన వాక్యమును చెప్పుటకు బలపరచు-చున్నాడు. యేసుక్రీస్తుద్వారా కలుగు రక్షణ సువార్తను వేలమంది ప్రజలు విన్నారు. నేడు అనేక దేశాలలో సేవచేయుటకు లెక్కలేనన్ని దేశాలనుండి ఆహ్వానములను పొందుకొనుచున్నాను, అయితే వాటన్నిటిని నేను అంగీకరించుటకు నాకు సమయములేదు. ఈ విధముగా దేవుని ఆశీర్వాదము నా జీవితములో విస్తరించినది.

ప్రియమైన చదువరి, నేను సేవించుచున్న ప్రభువైన యేసుక్రీస్తు నిజమైన దేవుడైయున్నాడు. ఆయనే మార్గమును, సత్యమును మరియు జీవమునైయున్నాడు. ఆయనయందు విశ్వాసముంచుము. ఆయనకు మీ జీవితమును సమర్పించుము. ఆయనను సేవించుటకు మీరు పిలుపబడినట్లయితే, విశ్వాసమందు ముందుకు అడుగును వేయుము. ఆయన మిమ్ములను అసాధారణమైన మార్గములలో నడిపించి విస్తారముగా మిమ్ములను ఆశీర్వదించును.

ఆయన బండను నీటిమడుగుగాను చెకుముకి రాతిబండను నీటి ఊటలుగాను చేయువాడు. కీర్తనలు 114:8.

************

6వ పేజి తరువాయి భాగము...

మొద్దు నుండి చిగురు! ఆయన లేనివాటిని ఉన్నట్టుగా పిలుచు దేవుడైయున్నాడు. రోమా 4:17 ప్రకటించు విధముగా. ...మృతులను సజీవులను చేయువాడును, లేనివాటిని ఉన్నట్టుగానే పిలుచువాడు.

మన దేవుడు మనము అడుగువాటన్నిటి-కంటెను లేక ఊహించువాటన్నిటికంటెను అధికముగా చేయువాడు (ఎఫెసీ... 3:20).

నిరీక్షణను కోల్పోవద్దు! నూతన ప్రారంభము నీ కొరకు వేచియున్నది. మీరు విశ్వసించినట్లయితే, మీరు దేవుని మహిమను చూతురు. ఆయన యందు విశ్వాసముంచుము, దేవుడు పరిమితులు లేనివాడు. అధిగమించలేని సమస్యలను మనము ఎదుర్కొ-న్నప్పటికి, ఆయన అసాధ్యమైనవాటిని చేయ సామర్థ్యము గలవాడు.

## 5. నిజమైన ద్రాక్షావల్లి!

## 5. THE TRUE VINE!

యేసుక్రీస్తు, నిజమైన ద్రాక్షావల్లి, సమృద్ధిగా జీవించుటకు మరియు దేవుని మహిమకొరకు ఫలించుటకొరకు మనలను బలపరచును. ఫలము కొరకు మనము ఖచ్చితముగా ఆయనమీద ఆధారపడాలి. యేసుక్రీస్తు ఈ లోకములోనికి వచ్చెను కాబట్టి మనము దేవుని పిల్లలము అయ్యాము మరియు ఆయన రాజ్యము



**Those who abide in Him bear much fruit, glorifying the Father**

కొరకు ఫలములను ఫలించగలము. ఆయన లేకుండ, మనము ఏమియు చేయలేము (యోహాను 15 : 5).

శాఖ ఫలించుటను, అభివృద్ధిని మరియు సమృద్ధిని సూచిస్తుంది. యేసుక్రీస్తు అనుచరులముగా, మనము ఫలించుటకు పిలుపబడ్డాము అప్పుడు పరలోక-మందున్న తండ్రి మహిమపరచబడును. యేసుక్రీస్తు తన శిష్యులకు తాను నిజమైన ద్రాక్షావల్లినని మీరు తీగెలని బోధించాడు. ఆయన వారిని తనయందు నిలిచియుండా-లని, ఆయన లేకుండ వారేమియు చేయలేరని వారిని ప్రోత్సహించాడు. ఆయన యందు నిలిచియుండువారు బహుగా ఫలిస్తారు, తండ్రిని మహిమపరుస్తారు

(యోహాను 15).

నిజమైన ద్రాక్షావల్లియైన యేసుక్రీస్తు మీద ఆధారపడటము ద్వారా ఫలము ఫలిస్తాము మరియు అభివృద్ధి అనే ఆలోచనను ఈ సత్యము ప్రత్యక్షముగా ప్రతిబింబింపజేయును.

మీరు యెషయా 11:1వ వచనమును ధ్యానించుచుండగా, దేవుడు మీ జీవితములోనికి, మీ కుటుంబము మరియు మీ పరిచర్య మరియు మీరు పనిచేయుస్థలములో నూతన చిగురును తీసుకొని రావాలనేది నా ప్రార్థన.

ఈ సంవత్సరము మీ జీవితములో ఈ నూతన ప్రారంభము వేరు పారాలని నేను ప్రార్థన చేయుచున్నాను. సమస్త నిరీక్షణకు, ప్రతి నష్టమును పునరుద్ధరించు మరియు బూడిదనుండి పూదండను తీసుకొనివచ్చు దేవునియందు మీరు విశ్వాసముంచుము. ఆయన పునరుద్ధరణను తీసుకొనివచ్చు దేవుడైయున్నాడు మరియు నూతన ప్రారంభములకు ద్వారములను తెరచువాడైయున్నాడు!

మీ జీవితములోని ప్రతి విషయమునందు ఫలించుట మరియు పునరుద్ధరణను తీసుకొనివచ్చేదిగా ఈ సంవత్సరము ఉండాలనేది నా ప్రార్థన. మీరు ఆయన-యందు నిలిచియుంటే, మీరు ఫలించుట, అభివృద్ధి మరియు సమృద్ధిని అనుభవించుదురు. ఆయనయందు విశ్వాసముంచుము మరియు మీరు బహుగా ఫలిస్తారు మరియు తండ్రికి మీరు మహిమను తీసుకొనివస్తారు.

**********


## వెంటనే కావలసినవి

అత్యంత వేగముతో ప్రతిధ్వనించు పిలుపు విస్తరించుచున్నది, మేము మిషన్‌మీద మనస్సు, సమర్పణ మరియు నమ్మకస్థులైన స్త్రీ, పురుషులైన అభ్యర్థులును క్రింది వాటి కొరకు అక్కఱ కలిగియున్నాము.

- మా ప్రధాన సంఘమునకు పుల్‌టైమ్ ఉప కాపరులు
- చెన్నైలోని మా శాఖ సంఘములకు పుల్ టైమ్ ఉపకాపరులు
- పుల్‌టైమ్ భద్రతా సిబ్బంది
- డి టి పి ఆపరేటర్లు మరియు టైపిస్టులు
- ఇంగ్లీషు మరియు ఇతర భాషలలో వ్రాయటము మరియు మాట్లాడటము బాగుగా వచ్చినవారు
- పరిపాలనలో ఆసక్తి కలిగిన కార్యాలయ మేనేజర్లు
- మా పరిచర్యను అభివృద్ధిలోనికి తీసుకొని వెళ్లు వాలంటీర్లు
- పుల్‌టైమ్ డ్రైవర్లు
- మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు ప్రిన్సిపాల్ మరియు టీచర్స్
- పుల్‌టైమ్ వంటచేయువారు (స్త్రీలు)
- పుల్‌టైమ్ హౌస్‌కీపింగ్ ఉద్యోగులు

**అర్హత మరియు అనుభవము ఆధారముగా జీతము**

ధరఖాస్తు చేసుకొనుము

వాట్సాప్ నంబర్: 98412 71858

E-mail:

sam@echoofhiscall.org

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | S. Sam Selva Raj |
| A/C No. | : | 1023 2934 679 |
| IFSC | : | SBIN 00 00 249 |
| SWIFT CODE | : | SBI NIN BB 455 |

### *2. Bank : ICICI Bank*

| | | |
|---|---|---|
| Branch | : | Anna Salai, Chennai-6 |
| Name | : | Echo of His Call |
| A/C No. | : | 6038 0502 2319 |
| IFSC | : | ICIC 000 6038 |

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | Echo of His Call Educational Trust |
| A/C No. | : | 1023 2923 805 |
| IFSC | : | SBIN 00 00 249 |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ

*****

E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-     జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్ము్ను నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th MARCH, 2025

If un-delivered please return to:

**ECHO OF HIS CALL (TELUGU)**

P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**